T/AP/2024/0929/688/1180



G.Rajesh

CMD, INB MEDIA GROUP

# INB TIMES

తెలుగు దినపత్రిక

Telugu Daily News Paper




ప్రచురణ: , తెలంగాణ సంపుటి : 03 సంచిక : 222 ఎడిటర్ : జి.రాజేష్ శుక్రవారం 06 జనవరి 2026 పేజీలు : 6 వెల రూ. 4.00

## నేడు ఇబ్రహీంపట్నంకు మాజీ సీఎం జగన్

- వెస్ట్ బైపాస్ మీదుగా వెళ్లాలని పోలీసుల సూచన
- విజయవాడ నగరం మీదుగా వెళ్లడం కుదరదని వెల్లడి
- జగన్‌కు నగర పోలీస్ కమిషనర్ నోటీసులు జారీ



మిగతా 2లో

## సంక్షేమ పథకాలు కాంగ్రెస్‌తోనే సాధ్యం

ఎన్నికల ప్రచారంలో మంత్రి పొంగులేటి




2లో



# తిరుమల పవిత్రతను దెబ్బతీసే కుట్ర

- తిరుమల లడ్డూ విషయంలో వైసీపీది మహాపాపం
- కల్తీ నెయ్యి సరఫరాపై 2022లో వచ్చిన నివేదికను తొక్కిపెట్టారు
- దోషులపై చర్యలు తీసుకుంటాం
- ఎన్డీఏ కూటమి హిందువుల సెంటిమెంట్‌ను పరిరక్షిస్తుంది
- కూటమి తరపున ప్రజలకు వాస్తవాలు వివరిస్తాం
- వైకాపా పాలనలో ఓ పథకం ప్రకారం దాడి

మిగతా 2లో



అమరావతి,ఐఎన్‌బిటైమ్స్ తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగంతో డబ్బు దోచుకోవడంతో పాటు శ్రీవారి పవిత్రత దెబ్బతీయాలనేదే అసలైన కుట్ర అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. భగవంతుడు అంటే లెక్క లేదు, హిందూమతం అంటే విశ్వాసం లేదని, కల్తీ నెయ్యి వ్యవహారంలో దుష్ప్రచారం చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

- శ్రీవారికి అపచారం అంటగట్టే కుట్రలు
- తప్పుచేసిన వైకాపా ఎదురుదాడికి దిగుతోంది
- కనీస పాశ్చాత్తాపంల లేకుండా విమర్శలు
- కల్తీ నెయ్యి వినియోగంపై ఏకసభ్య కమిషన్
- అన్ని వివరాలను కమిటీ ముందుంచుతాం
- దేవుడి పవిత్రతను దెబ్బతీయాలనుకున్న వారిని వదలబోం

మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టీకరణ

## పన్నెండేళ్లుగా తెలంగాణాలో బానిస ప్రభుత్వాలు

- పదేళ్ల బిఆర్ఎస్,రెండేళ్ల కాంగ్రెస్‌తో ఒరింగింది శూన్యం
- మజ్లిస్ కనుసన్నల్లోనే రెండు ప్రభుత్వాల పాలన
- మద్యం ఆదాయం..భూముల అమ్మకం ఇదే పాలసీనా
- రేంవత్ సర్కార్‌పై ఘాటు విమర్శలు చేసిన కిషన్ రెడ్డి



హైదరాబాద్,ఫిబ్రవరి 5ఐఎన్‌బిటైమ్స్

తెలంగాణను రక్షించుకోవాలంటే బీజేపీకి ఓటు వేయాలని ప్రజలకు కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి సూచించారు. పన్నెండు ఏళ్లుగా తెలంగాణలో బానిస ప్రభుత్వాలు నడుపుతున్నారని విమర్శించారు. మజ్లిస్ కనుసన్నల్లో బీఆర్ఎస్ పదేళ్లు బానిస పాలన చేస్తే.. కాంగ్రెస్ పార్టీ సైతం మజ్లిస్ ఓట్ల కోసం బానిస పాలన చేస్తుందంటూ మండిపడ్డారు. గురువారం హైదరాబాద్‌లో కిషన్ రెడ్డి మాట్లాడుతూ..ప్రభుత్వ భూములను విక్రయించడం అభివృద్ధా? అంటూ ఈ రెంమద్యం, డ్రగ్స్‌తో కుటుంబాలు పతనం అవుతున్నా.. ఈ ప్రభుత్వానికిడు పార్టీల

మిగతా 2లో

## భగవంతుడిపైనా పగబట్టిన వైసిపి

- వైసిపి హయాంలో వరుసబెట్టి హిందుత్వాపై దాడులు
- ఆలయాలు ధ్వంసం...రథం దగ్ధం..ఆభరణాల చోరీ
- సిట్ నివేదికలో వైసిపికి ఎక్కడా క్లీన్‌చిట్ ఇవ్వలేదు
- మీడియా సమావేశంలో పవన్ కళ్యాణ్ ఆగ్రహం



అమరావతి,ఫిబ్రవరి 5 ఐఎన్‌బిటైమ్స్

తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీ విషయంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సున్నిత అంశాలపై చాలా ఆలోచించి మాట్లాడాలని తెలిపారు. సిట్ నివేదికను సీఎం చంద్రబాబు తమకు చదివి వినిపించారని ప్రస్తావించారు. జంతువుల కొవ్వు కలిసిందని చెప్పడం చాలా సున్నిత అంశమని పేర్కొన్నారు. మాట్లాడేటప్పుడు పర్యవసానాలు ఆలోచించే ముందుకెళ్తామని చెప్పుకొచ్చారు. సీఎం చంద్రబాబు నివాసంలో భేటీ అనంతరం పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు. ఐదేళ్లు తామే అధికారంలో ఉంటామని.. రాజకీయ లబ్ధి కోసం మాట్లాడాల్సిన అవసరం ఏముందని పవన్ ప్రశ్నించారు

మిగతా 2లో

## ప్రతి ఎకరాకు నీరందేలా చూడాలి

- నీటి సంరక్షణ మన అందరి బాధ్యత
- సమర్థంగా నీటిని వినియోగిస్తే కరువు రాదు
- సాగునీటి సంఘాల అధ్యక్షుల సమావేశంలో చంద్రబాబు




వివరాలు 2లో

## వచ్చే ఏడాది జనాభా లెక్కల సేకరణ

ఏపిలో వచ్చే ఫిబ్రవరి 9నుంచి 28 వరకు గణన రాష్ట్ర సెన్సస్ డైరెక్టర్ జె.నివాస్ వెల్లడి




2లో



## విద్యుత్ శాఖపై 95 శాతం సంతృప్తి స్థాయే లక్ష్యం

- 19 నెలల్లో ఒక్క రూపాయి ఛార్జీ కూడా పెంచలేదు
- ఆర్డీఎస్ఎస్ తో గ్రామాల్లోనూ 24 గంటల విద్యుత్ సరఫరా
- 75000 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చాం
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

మిగతా 2లో

మండపేట,ఐఎన్‌బిటైమ్స్

ప్రజల్లో విద్యుత్ శాఖపై 95 శాతం సంతృప్తి స్థాయి కలగాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యానికి అనుగుణంగా ముందుకు వెళ్తున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. తూర్పు గోదావరి జిల్లాలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ గురువారం పర్యటించారు. మండపేట నియోజకవర్గం పరిధిలోని మండపేటతో పాటు టేకి గ్రామంలో ఒక్కొక్కటి రూ. 2.61 కోట్లతో నిర్మించిన 33ల11 కేవీ సబ్ స్టేషన్లను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి


# విద్యుత్ శాఖపై 95 శాతం సంతృప్తి స్థాయే లక్ష్యం

ప్రభుత్వం ఏర్పడిన 19 నెలల కాలంలో ఒక్క రూపాయి విద్యుత్ ఛార్జీ కూడా పెంచలేదన్నారు. విద్యుత్ శాఖపై సీఎం చంద్రబాబుకు ఎంతో అనుభవం ఉందని, ఆయన అనుభవంతోనే వైసీపీ ధ్వంసం చేసిన విద్యుత్ వ్యవస్థను మరలా గాడిలో పెడుతున్నామన్నారు. ఎక్కడా లో ఓల్టేజ్ సమస్య లేకుండా చూడాలని సీఎం ఆదేశించారని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 200 సబ్ స్టేషన్లు నిర్మిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఇందులో కొన్ని నిర్మాణం పూర్తి కాగా, మరికొన్ని నిర్మాణ దశలోనూ, ఇంకొన్ని టెండర్ దశలోనూ ఉన్నాయని తెలిపారు.

ఒక్కో యూనిట్ పై రూ.1.19 తగ్గింపు.....

విద్యుత్ శాఖకు సంబంధించి ఆర్డీఎస్ఎస్ పథకంలో భాగంగా తూర్పు గోదావరి జిల్లాలో రూ.175 కోట్లలో నిర్మాణ పనులు చేపడుతున్నామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఆర్టీఎస్ఎస్ పనులతో ఫీడర్ల బైఫరికేషన్ చేస్తున్నామని పేర్కొన్నారు. దీంతో రైతులకు 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ను అందించడంతో పాటు వినియోగదారులకు 24 గంటల పాటు విద్యుత్ సరఫరా చేయనున్నట్లు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత 75,000 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో అన్ని వనరులూ ఉన్నా గత వైసీపీ ప్రభుత్వంలో ఒక్క యూనిట్ విద్యుత్ ను కూడా అదనంగా ఉత్పత్తి చేయలేదని విమర్శించారు.

## ప్రతి ఎకరాకు నీరందేలా చూడాలి



అమరావతి,ఫిబ్రవరి 5

పతి ఎకరాకు నీరిచ్చేలా నీటి సంఘాల ప్రతినిధులు కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. నీటి భద్రత అందరికీ కావాలి.. కానీ, సంరక్షణను చాలా మంది పట్టించుకోవటం లేదన్నారు. రాష్ట్రంలోని 40 జీవనదుల నీటిని సమర్ధంగా నియోగించుకుంటే కరవు అనేదే ఉండదని చెప్పారు. అమరావతిలో జరిగిన నీటి సంఘాల అధ్యక్షుల సమావేశంలో సీఎం మాట్లాడారు. పరుగెత్తే నీటిని నిలపండి, నడిచే నీటిని జలాశయంగా మార్చండి.. భూగర్భ జలాశయంలో నీటి నిల్వ పెరిగేలా చూడాలని తెలిపారు. రైతు ఆత్మహత్యలకు కేంద్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను రైతు సానుకూలప్రదేశ్‌గా మారుస్తున్నామని వెల్లడించారు. సాగునీటి సంఘాలకే నామినేషన్ కింద పనులు ఇస్తున్నందున.. ప్రతీ ఎకరాకూ నీరిచ్చేలా పనిచేయాలని సూచించారు. నీటి సంఘాల పనులకు జీఎస్టీ లేకుండా చూస్తామని తెలిపారు. వైకాపా ప్రభుత్వంలో చేసిన పనులకు కూడా చెల్లింపులు చేసే బాధ్యత కూటమి ప్రభుత్వానిదని పేర్కొన్నారు. నీటి పన్నులు కూడా వసూలు చేసుకుని సమర్ధంగా కాలువల నిర్వహణ చేసుకోవచ్చని వెల్లడించారు. 6,700 నీటి వినియోగదారుల సంఘాలు, 58 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, ప్రాజెక్టు కమిటీలకు ఎన్నికలు నిర్వహించామని గుర్తు చేశారు. సరైన సమయానికే రబీ, ఖరీఫ్ సాగు కోసం నీరు ఇచ్చేలా ప్రణాళిక చేద్దామని పిలుపునిచ్చారు. వరితో పాటు ప్రత్యామ్నాయ పంటల వైపు కూడా రైతులు దృష్టి సారించాలని కోరారు. తద్వారా రైతులు ఎక్కువ ఆదాయం పొందేలా కార్యాచరణ చేపడతామని పేర్కొన్నారు. రైతులు ప్రకృతి సేద్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. నీటి వినియోగదారుల సంఘాలు కూడా వివిధ బాధ్యతలు తీసుకోవాలన్నారు. భూగర్భ జలాలు పెంచే బాధ్యతతో పాటు కాలువలు, ప్రాజెక్టుల ద్వారా నీటి నిర్వహణ బాధ్యతలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నేడు ఇబ్రహింపట్నంకు మాజీ సిఎం జగన్

విజయవాడ,ఫిబ్రవరి 5 విజయవాడ సమీపంలోని ఇబ్రహీంపట్నం పర్యటనపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌కు విజయవాడ నగర పోలీస్ కమిషనర్ కార్యాలయం నోటీసులు జారీ చేసింది. ఉదయం వేళలో.. విజయవాడ నగరంలో భారీ ట్రాఫిక్ ఉంటుంది. ఈ నేపథ్యంలో దుర్గమ్మ వారధి మీద నుంచి కాకుండా.. వెస్ట్ బైపాస్ మీదగా ఇబ్రహీంపట్నం వెళ్లాలని వైఎస్ జగన్‌కు ఆ కమిషనర్ కార్యాలయం ఆ నోటీసుల్లో స్పష్టం చేసింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఏపీ మంత్రి నారా లోకేశ్‌పై జోగి రమేశ్ తీవ్ర విమర్శలు చేశారు. ఈ వ్యాఖ్యలపై టీడీపీ శ్రేణులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. విజయవాడ పరిసర ప్రాంతాల్లోని పార్టీ శ్రేణులు ఇబ్రహీంపట్నం చేరుకుని.. ఆందోళనకు దిగాయి. అనంతరం ఇబ్రహీంపట్నంలోని జోగి రమేశ్ నివాసంపై దాడికి యత్నించాయి. మరోవైపు ఏపీ సీఎం చంద్రబాబుపై మాజీ మంత్రి వైసీపీ నేత అంబటి రాంబాబు తీవ్ర పదజాలంతో దూషించారు. దాంతో రాష్ట్రవ్యాప్తంగా అంబటి రాంబాబుపై పలు చోట్ల కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో అతడిని పోలీసులు అరెస్ట్ చేశారు. దీంతో బుధవారం గుంటూరులోని అంబటి రాంబాబు కుటుంబాన్ని మాజీ సీఎం వైఎస్ జగన్ పరామర్శించారు. ఈ సందర్భంగా భారీ కాన్వాయ్‌తో వైఎస్ జగన్ తాడేపల్లి నుంచి అంబటి రాంబాబు నివాసానికి చేరుకున్నారు. దాంతో రహదారిపై భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అలాగే ఇబ్రహీంపట్నం వెళ్లే క్రమంలో వైఎస్ జగన్ భారీ కాన్వాయ్‌తో వెళ్లితే.. విజయవాడ పరిసర ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడే అవకాశం ఉందని నగర పోలీసులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా వైఎస్ జగన్‌కు కమిషనర్ కార్యాలయం నోటీసులు జారీ చేసింది. శుక్రవారం ఉదయం 10.30 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి వైఎస్ జగన్ ఇబ్రహీంపట్నం బయలుదేరతారు. గొల్లపూడి, గుంటుపల్లి, తుమ్మలపాలెం మీదుగా ఇబ్రహీంపట్నంలోని జోగి రమేశ్ నివాసానికి చేరుకుని.. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శిస్తారు.

# తిరుమల పవిత్రతను దెబ్బతీసే కుట్ర

(మొదటి పేజి (తరువాయి)

పాపం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం సీఎం క్యాంపు కార్యాలయంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, మంత్రులు లోకేష్, సత్యకుమార్, పార్థసారధి, ఆనం రామనారాయణరెడ్డి, కేశవ్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుతో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. భేటీ అనంతరం ఉమ్మడిగా మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ తిరుమల లడ్డూ తయారీకి కల్తీ నెయ్యి సరఫరా వ్యవహారం ప్రజలు, భక్తుల మనోభావాలకు సంబంధించింది. గత పాలనలో శ్రీవారి ప్రసాదం విషయంలో అపచారం చోటు చేసుకుంది. ఏడు కొండలవాడికి రెండు కొండలు చాలు అని నాడు అన్నారు. గత పాలనలో తిరుమల విషయంలో ఘోర అపచారానికి పాల్పడ్డారు. భక్తుల మనోభావాలతో ఆడుకున్నారు. 2022లో సీఎఫ్‌టీఆర్ఐ చాలా స్పష్టంగా కల్తీ జరుగుతోందని చెప్పినా పట్టించుకోకుండా యథేచ్ఛగా కొనసాగించారు. లక్షల మంది భక్తులకు అదే కల్తీ నెయ్యిని వాడిన లడ్డూను ప్రసాదంగా ఇచ్చి గత పాలకులు మహా పాపానికి పాల్పడ్డారు. గత ఐదేళ్లలో లడ్డూ ప్రసాదం తినాలంటేనే భక్తులు భయపడిన పరిస్థితి. మానసికంగా ఇబ్బందులు పడ్డారు. 2022లో వచ్చిన నివేదికను తొక్కిపెట్టారు. ఉద్దేశపూర్వకంగా అక్రమాలు చేయడానికే గత పాలకులు నాటి నివేదికను దాచేశారు. గతంలో పని చేసిన చైర్మన్ పీఏ రూ.4 కోట్ల డబ్బులు లంచంగా తీసుకున్నారని సీఎం వెల్లడించారు.



అధికారంలోకి వచ్చాక అన్ని రంగాల్లో ప్రక్షాళన చేయటంలో భాగంగా తిరుమల పవిత్రతను కాపాడేలా చర్యలు తీసుకున్నాం. నెయ్యి ట్యాంకర్ల నుంచి శాంపిళ్లు తీయించాం. శాంపిళ్లు తీసి ఎన్డీడీబీకి పంపాం. ఇక సిట్ నివేదిక చూస్తే అన్ని రసాయనాలు, పామాయిల్‌తో నెయ్యి తయారు చేసినట్టు వెలుగు చూసింది. తిరుమల లడ్డూ విషయంలో దుర్మార్గం, మహాపాపం చేశారు. చరిత్రలో శ్రీవేంకటేశ్వర స్వామితో ఎవరూ ఆటలాడుకోలేదు. బ్రిటీషర్లు కూడా సంప్రదాయాలు, ఆచారాలను గౌరవించారు. వాళ్లకంటే హీనంగా గత పాలకులు వ్యవహరించారు. నాడు లడ్డూ కల్తీకి పాల్పడిందే కాక ఇప్పుడు మళ్లీ ఎదురుదాడి చేసి, జరిగిన ఘటనను డైవర్ట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. సీబీఐ నివేదికలో కల్తీలేదని ఎక్కడా నిర్ధారించలేదు. కరడు గట్టిన నేరస్తులు అసత్యాన్ని ఎలా నమ్మించాలో ప్రయత్నిస్తారు. ఇప్పుడు వైసీపీ అదే పని చేస్తోంది. ఏ ల్యాబ్‌లో అయినా ఒకే తరహా నివేదిక వచ్చింది. టీటీడీ బోర్డు చైర్మన్ కు, పర్చేజ్ కమిటీకి తెలిసే ఈ నిర్ణయాలు జరిగాయి. ఇప్పుడు వాళ్లే ఎదురు దాడి చేస్తున్నారు. దౌర్జన్యం, రౌడీయిజం చేయాలనుకుంటే మీ ఆటలు సాగవు. గత పాలనలో అంతర్వేది రథం తగలబెడితే, రామతీర్థంలో విగ్రహం ధ్వంసం చేస్తే చర్యలు తీసుకోకుండా తిరిగి మాపైనే ఆరోపణలు చేశారు. బూతులు తిట్టినా భరించాను. వారు ఏం చేసినా నిస్సహాయంగా మిగిలిపోవాలా? నాడు వివేకానందరెడ్డిని హత్య చేసి నాపై ఆరోపణలు చేశారు. ఇప్పుడు శ్రీవారి ప్రసాదం కల్తీ చేసి మళ్లీ ఆరోపణలు చేసే ప్రయత్నం చేస్తున్నారు.

# భగవంతుడిపైనా పగబట్టిన వైసిపి

(మొదటి పేజి (తరువాయి)

భగవంతుడిపైనా వైసీపీ పగబట్టిందని ధ్వజమెత్తారు. అందరం ఏడు కొండలు అంటామని.. వైసీపీ వాళ్లు రెండు కొండలు అంటారని అన్నారు. వైసీపీ హయాంలో హిందూ మతంపై చాలా దాడులు జరిగాయని ఆరోపణలు చేశారు. రామతీర్థంలో శ్రీరామచంద్రుడి విగ్రహం ధ్వంసం చేశారని ఫైర్ అయ్యారు. దుర్గమ్మ ఆలయంలో చోరీ జరిగితే.. ఇవి పోతే ఇంకొకటి కొందామన్నారని చెప్పుకొచ్చారు. అంతర్వేదిలో రథం కాలిపోతే ఎవరో పిచ్చివారు చేశారని చెప్పారన్నారు. నెయ్యి కల్తీ అంశంలో మతాల ప్రస్తావన లేదని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. 'తప్పు చేసి క్షమాపణ అడగకుండా మమ్మల్నే క్షమాపణ అడుగుతున్నారు. శ్రీవారి విషయంలో తప్పుచేసిన వారు నాశనమైపోతారు. సిట్ రిపోర్ట్ ఎక్కడా వైసీపీకి క్లీన్‌చిట్ ఇవ్వలేదన్నారు. రిపోర్ట్‌లో జంతువుల కొవ్వు ఉందని స్పష్టంగా ఉంది. భగవంతుడితో పెట్టుకున్నవారు సర్వనాశనం అయిపోతారు తప్ప బతికున్న దాఖలాలు లేవు. ఇప్పటికైనా చేసిన మహాపాపానికి దేవుడిని క్షమాపణ కోరుకోవాలి. భగవంతుడికి మోకరిల్లే వరకూ విషయాన్ని వదిలిపెట్టం. హిందూ ధర్మాన్ని కాపాడే విషయంలో చాలా స్పష్టంగా ఉన్నాం. కల్తీ లడ్డూ వ్యవహారం ముమ్మాటికీ తెలిసి చేసిన నేరం. 2022లోనే కల్తీ నిర్ధారణ అయ్యింది. అయినా అయోధ్యకు అవే కల్తీ లడ్డూలు పంపి మహాపాపానికి ఒడిగట్టారు' అని పవన్ కళ్యాణ్ ధ్వజమెత్తారు. కల్తీ లడ్డూ వ్యవహారంలో కళ్ల ముందు ఎన్నో వాస్తవాలు కనిపిస్తుంటే మాట్లాడకపోవటం సబబు కాదని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. 'అన్ని నివేదికలు.. ప్రసాదంలో వాడిన పదార్థాల్లో నెయ్యి లేదని నిర్ధారించాయి. ఎన్డీడీబీ జంతుకొవ్వు అవశేషాలు నిర్ధారిస్తే, తమ వద్ద అలాంటి పరీక్ష చేసే సామర్థ్యం లేదని ఎన్డీఆర్ఐ చెప్పింది. ప్రతీమాట భక్తుల మనోభావాలు, సెంటిమెంటును దృష్టిలో పెట్టుకునే మాట్లాడుతున్నాం.

దేవుడి విషయాన్ని రాజకీయం చేయకూడదనే నిష్ఠతో వ్యవహరి స్తూ వస్తున్నాం. ప్రజలకు వాస్తవాలు చెప్పకుంటే అది ఇంకా పెద్ద తప్పు అవుతుందనే నిజాలు బయటపెడుతున్నాం. వైసీపీ హయాంలో పెద్దఎత్తున దేవాలయాలపై దాడులు జరిగితే ఎలాంటి చర్యలు తీసుకోలేదు' అని పవన్ కళ్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పన్నెండేళ్లుగా తెలంగాణాలో బానిస ప్రభుత్వాలు



నేతలను సూటిగా ప్రశ్నించారు. కావాల్సింది మాత్రం ఆర్థిక వనరులేనని కేంద్ర మంత్రి అన్నారు. భూములు అమ్మాలి.. అప్పులు చేయాలనేది కాంగ్రెస్ ప్రభుత్వ ఆలోచన అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు ధనిక రాష్టాన్ని అప్పుల పాలు చేశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రజా ప్రభుత్వం కాదు.. అవినీతి, దోపిడి ప్రభుత్వమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అభివర్ణించారు. వీధి దీపాలు వెలిగించేందుకు డబ్బులు లేని దౌర్భాగ్య పరిస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉందని వ్యంగ్యంగా అన్నారు. పని చేసే పార్టీలకే ఓటు వేయాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిస్తున్నారని చెప్పారు.

ప్రభుత్వ ఉద్యోగస్తులకు ఐదు డీఏలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయంటూ కిషన్ రెడ్డి సోదాహరణగా వివరించారు. ఇదా ప్రజా ప్రభుత్వమా.. పని చేసే ప్రభుత్వమా? సమాధానం చెప్పాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు.

పని చేసే ఏకైక పార్టీ బీజేపీ మాత్రమేనని ఆయన గుర్తు చేశారు. పొరుగునున్న ఆంధ్రప్రదేశ్‌లో అనేక విమానాశ్రయాలు ఉన్నాయని.. తెలంగాణలో ఎందుకు లేవని ఆయన రేవంత్ ప్రభుత్వాన్ని నిలదీశారు. గత పదేళ్లు ఏమీ చేశారంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం.. కాంగ్రెస్ పార్టీకి బంగారు బాతు అయిందన్నారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా.. ఇక్కడి నుంచే నగదు పంపుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగుల బెనిఫిట్స్ మాత్రం ఇవ్వరన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. ఆర్ఆర్ ట్యాక్స్‌తో వ్యాపారస్తులు భయపడుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మున్సిపాలిటీలకు ఎంత నగదు ఇచ్చారో సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలని బల్లగుద్దీ మరి ప్రశ్నించారు. ఫిక్స్‌డ్ రేట్స్.. వన్ టైమ్ పేమెంట్‌ను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పక్కగా కొనసాగిస్తుందని విమర్శించారు. గత 26 నెలల్లో ఏమీ చేసిందో చెప్పాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఇంటి అల్లుడి ఫోన్ ట్యాపింగ్ చేసిన దౌర్భాగ్య పరిస్థితి నెలకొందన్నారు.

ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏమీ పీకారని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బాషలో అడుగుతున్నా నన్నారు. బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గుర్తు చేశారు.

# సంక్షేమ పథకాలు కాంగ్రెస్‌తోనే సాధ్యం

ఖమ్మం,ఫిబ్రవరి 5

సంక్షేమ పథకాలు అందించే సత్తా కాంగ్రెస్ ప్రభుత్వానికి మాత్రమే ఉందని రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రెండేళ్లలో అనేక కార్యక్రమాల ద్వారా దీనిని రుజువు చేశామని అన్నారు. ఈ నెల 11న జరగనున్న కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్, సీపీఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. గురువారం సుజాతనగర్లో నిర్వహించిన ప్రచారంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, రైతు రుణమాఫీ పథకాలను అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. రంగుల కండువాలు కప్పుకొని వచ్చి చెప్పే అబద్ధపు మాటలు నమ్మవద్దని, వారికి ఏ అధికారం ఉందని ప్రజలకు పథకాలు అందిస్తారని విమర్శించారు.రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు ఏప్రిల్‌లో ఇస్తామని, స్థలాలు లేని నిరుపేదలకు ఇంటి స్థలంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. మంత్రిగా అండగా ఉంటానని, ఏ సమస్య వచ్చినా తన వద్దకు ఎప్పుడైనా రావచ్చని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్, కాంగ్రెస్ బలపరిచిన సీపీఎం అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్న, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగ సీతారాములు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగ సీతారాములు, కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు లింగం పుష్పావతి, కోటి చింతలపూడి శ్రావణి పాల్గొన్నారు.

# వచ్చే ఏడాది జనాభా లెక్కల సేకరణ

అమరావతి,ఫిబ్రవరి 5గత జనాభా లెక్కల సేకరణ 2011లో జరిగిందని తదుపరి జనాభా లెక్కల సేకరణ వచ్చే ఏడాది ఫిబ్రవరి 9నుంచి 28 వరకూ జరగనుందని రాష్ట్ర సెన్సస్ డైరెక్టర్ జె.నివాస్ తెలిపారు. రానున్న జనాభా లెక్కల సేకరణ పక్రియ రెండు దశల్లో జరుగుతుందని తెలిపారు. మొదటి దశ హౌస్ లిస్టింగ్ అండ్ హౌసింగ్ సెన్సస్(హెచ్ఎల్ఓ), రెండవ దశ పాపులేషన్ ఎన్యుమరేషన్ జరుగుతుందని వెల్లడించారు. ఈ మేరకు జనాభా లెక్కల సేకరణ-2027పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తూ దేశంలో జనాభా లెక్కల సేకరణ నేపథ్యాన్ని వివరిస్తూ

2027లో నిర్వహించే జనాభా లెక్కల సేకరణ 16వది కాగా స్వాతంత్ర్యాన ంతరం నిర్వహించే 8వ జనాభా లెక్కల సేకరణ ఉంటుందని తెలిపారు.

# తల్లడిల్లిన దళిత హృదయాలకు చంద్రబాబు భరోసా!

- ఆత్మకూరు ఎస్సీల ఆత్మగౌరవానికి ప్రభుత్వ సాయం
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- 115 మంది వైసీపీ బాధితులకు రూ.1 కోటి 15 లక్షలు పంపిణీ
- కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి,ఎస్సీ కమిషన్ మెంబర్ మేకల



ఐ ఎన్ బి టైమ్స్ పల్నాడు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 5: తల్లిడిల్లిపోయిన దళిత హృదయాలకు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భరోసా కల్పించారని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు.వైసీపీ ప్రభుత్వంలో దుర్గి మండలం ఆత్మకూరు గ్రామ విపరీతమైన కుల వివక్షను ఎదుర్కొని,గ్రామ బహిష్కరణకు గురై,ఐదేళ్ల పాటు నానా యాతన పడిన 115 మంది దళిత బాధితులకు ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో మొత్తం రూ.కోటి 15 లక్షలు నగదు చెక్కులను కూటమి ప్రభుత్వం ద్వారా అందించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జూలకంటి, ఎస్సీ కమిషన్ మెంబర్ మేకల భిక్షం ( దాసు ),దళిత నాయకులు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.అలానే కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీఎస్ ఆంజనేయులు ఫోన్ ద్వారా బాధిత దళితులకు భరోసా కల్పించేలా తన సందేశాన్ని అందించారు.115 మంది దళిత కుటుంబాలకు రూ.లక్ష చొప్పున రూ.కోటి 15 లక్షల నగదు చెక్కులను ఎమ్మెల్యే జూలకంటి చేతుల మీదిగా అందజేశారు.అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.., వైసీపీ హయంలో దళిత బిడ్డలెందరో జగన్ రెడ్డి ఊచకోతకు బలైపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం బలైన దళితులకు బాసటగా నిలుస్తోందని చెప్పారు.ఐదేళ్లపాటు వైసీపీ దౌర్జన్య పాలనలో ఆత్మకూరు దళితులు గ్రామాన్ని వదిలి ప్రత్యక్ష నరకం చవిచూశారని వివరించారు.ఆనాటి ప్రభుత్వంలో దళితులు పడ్డ ఇబ్బందులకు ప్రత్యక్షంగా చూసిన చంద్రబాబు,తాము అధికారంలోకి రాగానే నష్టపోయిన ప్రతిఒక్కరిని పార్టీలకు అతీతంగా ప్రభుత్వం ద్వారా ఆదుకుంటామని చెప్పారని,ఇచ్చిన మాటకు కట్టుబడి ఉపాధి నిమిత్తం ఆర్ధిక సాయం అందించారని వివరించారు.గత ప్రభుత్వంలో దాదాపు 3 వేల మంది దళితులు చంపబడ్డారని, 3 లక్షలకు పైగా సామాజీకంగా,ఆర్ధికంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని వాపోయ్యారు.అన్నపూర్ణగా ఉన్న ఆంధ్రప్రదేశ్ ను గంజాయి వనంలా మార్చి,డ్రగ్స్ కు కేరాఫ్ నిలిపేలా చేశారని విమర్శించారు.దళితులకు బలం, భరోసా కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు. ఆత్మకూరు దళితుల ఉపాధికై సీఎం చంద్రబాబు అందించిన సాయానికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

**దళితులకు అండగా ఉంటాం--చీఫ్ విప్ జీవి**

దళితులకు అండగా ఉంటామని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు వెల్లడించారు.దళితులకు నగదు చెక్కులు అందజేసే కార్యక్రమంలో ఆయన ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డికి ఫోన్ చేసి,ఫోన్ ద్వారా దళితులకూ ధైర్యం చెప్పారు.అండగా ఉంటామని హామీ ఇచ్చారు.మీ కోసం బ్రహ్మందరెడ్డి ఎంతో పాటుపడ్డారని,కూటమి ప్రభుత్వం కూడా అనేక విధాలుగా మిమ్మల్ని ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉపాధికి ఆర్ధిక సాయం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

**దళితుల హక్కులను కాపాడుతోంది**

దళితుల హక్కులను కూటమి ప్రభుత్వం కాపాడుతోందని రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ మేకల భిక్షం( దాసు )చెప్పారు. వివక్షలు,అణచివేతలపై కమిషన్ పూర్తి స్థాయిలో బాధితుల పక్షాన నిలుస్తోం దని వివరించారు.2019 నుంచి ఆత్మకూరు దళితులు పడ్డ వెతలను గుర్తించి,ఆర్ధిక సాయం చేయడం పట్ల కూటమి ప్రభుత్వానికి,సీఎం చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కళ్లం రామాంజిరెడ్డి,మాచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ మధు,దుర్గి మార్కెట్ యార్డ్ చైర్మన్ లింగా బ్రహ్మయ్య, దుర్గి మండల పార్టీ అధ్యక్షులు
జానకిరామయ్య,పార్టీ సీనియర్ నాయకులు మాగులూరి నారయ్య, మధార్ తదితరులు పాల్గొన్నారు.

# మాచర్లలో అప్పు ఎగవేతల మాయాజాలం

- కోర్టులు,అసత్య ఫిర్యాదులే ఆయుధాలా!
- మాచర్ల ప్రాంతంలో అప్పు తీసుకుని ఎగవేసే ఘటనలు సర్వసాధారణంగా మారుతున్నాయి
- అవసరాల పేరుతో అప్పులు తీసుకుని,చెల్లించే దశలో తప్పించుకునే ప్రయత్నాలు
- కోర్టులు,అసత్య ఫిర్యాదులను ఆశ్రయించి అప్పు ఇచ్చిన వారినే బెదిరిస్తున్నారని ఆరోపణలు
- అప్పు అడిగితే తామే ముందుగా అసత్య ఫిర్యాదు చేయడం
- కోర్టుల ద్వారా ఐపీ/లీగల్ నోటీసులు పంపి ఒత్తిడి తేవడం
- ఈ విధంగా రుణమాఫీ చేసుకున్నట్లుగా పరిస్థితులు సృష్టించడం
- అప్పు ఎగవేసిన డబ్బులతోనే కొత్త వ్యాపారాలు ప్రారంభిస్తున్న ఘటనలు
- ఒకవైపు అప్పు ఇచ్చిన వారు కోర్టులు, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతూ ఆర్ధికంగా కుంగిపోవడం
- మరోవైపు అప్పు ఎగవేతదారులు నిర్భయంగా వ్యాపారాలు సాగించడం
- న్యాయవ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారని స్థానికుల ఆగ్రహం
- నిజాయితీగా అప్పులు తీర్చే వారిపైనా అనుమానం పెరుగుతోందని ఆవేదన

- తప్పుడు కేసులు, బెదిరింపులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్




ఐ ఎన్ బి టైమ్స్ పల్నాడు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 5: మాచర్ల పట్టణంలో గత కొన్ని రోజులుగా అప్పు తీసుకుని చెల్లించకుండా తప్పించుకునే కొత్త ట్రెండు కలకలం రేపుతుంది.పట్టణంలో అప్పు తిరిగి ఇవ్వాలని అడిగితే చాలు.కోర్టులు, అసత్య ఫిర్యాదులను ఆశ్రయిస్తూ అప్పు ఇచ్చిన వారినే బెదిరిస్తున్నారని బాధితుల ఆరోపణలు.రుణమాఫీ చేసుకోవడానికి తప్పుడు ఫిర్యాదులు, ఐపీ నోటీసులు పంపిస్తున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి.మరింత షాకింగ్ విషయం ఏమిటంటే.ఎగవేసిన డబ్బులతోనే కొత్త వ్యాపారాలు ప్రారంభిస్తూ,విలాస జీవితం గడుపుతున్నారని స్థానికులు చెబుతున్నారు.ఒకవైపు అప్పు ఇచ్చిన వారు కోర్టుల చుట్టూ తిరుగుతుంటే. మరోవైపు అప్పు ఎగవేతదారులు నిర్భయంగా వ్యాపారాలు సాగిస్తున్నారు.

ఇది న్యాయవ్యవస్థ దుర్వినియోగమా?

అధికారుల స్పందన ఏంటి?,బాధితులకు న్యాయం ఎప్పుడు?,ఇవే మాచర్ల ప్రజలు అడుగుతున్న ప్రశ్నలు.అప్పు అనేది ఇక ఆర్ధిక వ్యవహారం కాదు.ఒక వ్యవస్థాపిత మోసంగా మారిందన్న ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయి.అప్పు తీసుకుని చెల్లించాల్సిన బాధ్యతను విస్మరించి,కోర్టులుమరియు తప్పుడు ఫిర్యాదులను ఆయుధాలుగా మార్చుకోవడం న్యాయవ్యవస్థపైనే ప్రశ్నార్థకంగా మారుతోంది.అప్పు అడిగిన వారిపైనే తప్పుడు కేసులు,నోటీసులు పంపిస్తూ బెదిరింపులకు పాల్పడటం ఎంతవరకు సమంజసం?,రుణమాఫీ కోసం చట్టాన్ని దుర్వినియోగం చేయడం నేరం కాదా?,అప్పు ఎగవేసిన డబ్బులతో కొత్త వ్యాపారాలు ప్రారంభించడం వ్యవస్థ వైఫల్యానికి నిదర్శనం కాదా?,న్యాయం బాధితుడి వైపు ఉండాలా,లేక మోసగాడికి రక్షణ కవచంగా మారాలా?ఈ ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఇక అధికారులదే.లేకపోతే రేపు అప్పు ఇచ్చినవాడు నేరస్తుడు, ఎగవేసినవాడే చట్టబద్ధుడు అన్న పరిస్థితి రావడం ఖాయం.

**..మాచర్లలో అప్పు మోసాలు -- న్యాయవ్యవస్థనే బెదిరింపుల సాధనంగా మారుస్తున్నారా?**

అప్పు తీసుకుని చెల్లించకుండా తప్పించుకునే ఘటనలు రోజు,రోజుకీ పెరుగుతున్నాయి.అవసరాల పేరుతో అప్పులు తీసుకున్న కొందరు వ్యక్తులు, ఆ తర్వాత కోర్టులు మరియు అసత్య ఫిర్యాదులనుఆశ్రయిస్తూ అప్పు ఇచ్చిన వారినే బెదిరించే స్థాయికి వెళ్లడం సర్వసాధారణంగా మారిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.అప్పు ఇచ్చిన వారు డబ్బులు అడిగితే, తామే ముందుగా తప్పుడు ఫిర్యాదులు చేయడం,కోర్టుల్లో నోటీసులు(లీగల్ నోటీసులు/ఐపీ నోటీసులు) పంపించడం ద్వారా అప్పు ఇచ్చిన వారిపై ఒత్తిడి తెస్తున్నారు.ఈ విధంగా రుణమాఫీ లాంటి పరిస్థితులు సృష్టించుకుని అప్పును ఎగవేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని బాధితులు వాపోతున్నారు.ఇంతకీ పరిమితం కాకుండా, అప్పు ఎగవేసిన డబ్బులతోనే కొత్త వ్యాపారాలు ప్రారంభిస్తూ, విలాసవంతమైన జీవితం గడుపుతున్న ఘటనలు కూడా వెలుగులోకి వస్తున్నాయి. ఒకవైపు అప్పు ఇచ్చిన వారు అప్పుల భారం, కోర్టు కేసులతో కుంగిపోతుంటే.. .మరోవైపు అప్పు ఎగవేతదారులు నిర్భయంగా వ్యాపారాలు సాగించడం స్థానికంగా తీవ్ర ఆగ్రహానికి కారణమవుతో ంది.ఈ తరహా ఘటనల వల్ల నిజాయితీగా అప్పులు తీర్చే వారిపైనా అనుమానంపెరుగుతోంజ దని,అవసరంలో ఉన్నవారికి అప్పు ఇవ్వాలంటే ప్రజలు భయపడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. ఫలితంగా సమాజంలో నమ్మకం పూర్తిగా దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తమవుతోంది. న్యాయవ్యవస్థను దుర్వినియోగం చేస్తూ అప్పు ఎగవేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని,తప్పుడు కేసులు, బెదిరింపులపై అధికారులు గట్టి నిఘా పెట్టాలని అప్పు బాధితులు డిమాండ్ చేస్తున్నారు.అప్పు తీసుకుని చెల్లిస్తామన్న మాట...తర్వాత కనిపించకుండా మాయం.అవసరాల పేరుతో అప్పులు తీసుకుని,గడువు వచ్చిన తర్వాత చెల్లించకుండా తప్పించుకునే వారి సంఖ్య రోజురోజుకీ...

# విద్యార్థులకు కంటి పరీక్షలు దృష్టిలోపం ఉన్న వారికి కళ్లజోళ్ల పంపిణీ



ఐ ఎన్ బి టైమ్స్ నందిగామ ఫిబ్రవరి 5 :నందిగామ జిల్లా పరిషత్ హై స్కూల్‌లో గురువారం జాతీయ అంధత్వ మరియు దృష్టిలోప నివారణ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థు లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహి ంచి, దృష్టిలోపం ఉన్న విద్యార్థి -విద్యార్థులకు కళ్లజోళ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, చిన్న వయసులోనే కంటి సమస్యలను గుర్తించి చికిత్స అందిస్తే భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలను నివారించవచ్చని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం, విద్య రెండూ సమానంగా ముఖ్యమని, ముఖ్యంగా దృష్టి లోపం కారణంగా చదువులో వెనుకబడకుండా ప్రభుత్వం అవసరమైన సహకారం అందిస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమం ద్వారావిద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం గానిర్వహించడంలోవైద్యసిబ్బంది,ఉపాధ్యాయులు, కూటమి నేతలు కీలక పాత్ర పోషించారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ మల్లెపాక శ్రీనివాసరావు, హాస్పిటల్ కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు,వైద్యులు, కూటమినాయకులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విస్తరణ పనులు ఫీల్డ్ వెరిఫికేషన్ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్





ఐ ఎన్ బి టైమ్స్ జగ్గయ్యపేట ఫిబ్రవరి 5
పట్టణంలోని కోదాడ రోడ్డు నాలుగు లైన్ల విస్తరణ పనుల ప్రారంభానికి ముందుగా అధికారులు, నాయకులతో కలిసి ఫీల్డ్ వెరిఫికేషన్ చేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోడ్డుకు ఇరువైపులా ఉన్న గృహాల ప్రజలతో మాట్లాడి, ఎవరికీ ఇబ్బందులు కలగకుండా రోడ్డు విస్తరణ చేపడతామనిహామీఇచ్చారు.ఈకార్యక్రమంలో ూజూ సొసైటీ చైర్మన్ ధూళిపాళ్ల లక్ష్మణరావు, కౌన్సిలర్ గింజపల్లి వెంకటరావు, కాచవరం కాలువ చైర్మన్ కానూరి కిషోర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గుత్తికొండశ్రీనివాసరావు, కళ్యాణంసూర్యప్రకాష్ గింజుపల్లి కృష్ణ, కసుకుర్తి రాజేష్,అట్లూరివెంకటేశ్వరరావు, తుమ్మేపల్లి చిన్న మరియు =ఉదీ , ఎలక్ట్రికల్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# త్రిమూర్తి శివ జయంతి సందర్భంగా జెండా ఆవిష్కరణ



ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 5
కూకట్‌పల్లి వివేకానంద నగర్‌లోని బ్రహ్మకుమారీస్ సుఖ్ శాంతి భవన్‌లో 90'వ త్రిమూర్తి శివ జయంతి సందర్భంగా గురువారం ఉదయం ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించబడింది.
ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివ జయంతి వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, ఐక్యత, నైతిక విలువలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.
ప్రపంచ శాంతి, సద్భావన కోసం బ్రహ్మకుమారీస్ సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయం అని రాజేశ్వరరావు అన్నారు. అనంతరం ధ్యానం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ సోదరీమణులు, స్థానిక ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధికి హామీ ఇచ్చిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి

ఐ ఎన్ బి టైమ్స్ వీరులపాడు ఫిబ్రవరి 5:
రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా వీరులపాడు మండలం ఎమ్మార్వో ఆఫీస్ వద్ద జుజ్జూరు లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం యం.ఆర్.ఓ కు వినతిపత్రం అందజేశారు జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్ మాట్లాడుతూ
ఉపాధి హామీ చట్టాన్ని పీకనొక్కి, జాతిపిత మహాత్మాగాంధీ పేరు మార్చి, పేదల హక్కులను కాలరాస్తూ, రాష్ట్రాల మీద భారాలు మోపుతూ కేంద్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన విబిజిరామ్ జి చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. గ్రామీణ పేదలతో పాటు, దేశాభివృద్ధిని కోరుకునే వారంతా ఈ చట్టానికి వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 2-4 వరకు గ్రామ సచివాలయాల వద్ద వినతిపత్రాలు, ఫిబ్రవరి 5వ తేదీన మండల కేంద్రాల్లో సదస్సులు, ధర్నాలు, ఫిబ్రవరి 12న దేశవ్యాపితంగా జరిగే సమ్మెలో పాల్గొనాలని
స్వాతంత్ర్యానంతరం గ్రామీణ పేదల కోసం వచ్చిన చట్టాలలో మహాత్మాగాంధీ పేరుతో వున్న ఈచట్టంఅత్యంతముఖ్యమైనదిఈ చట్టం వల్ల కొంతమేరకు పేదరికం, వలసలు తగ్గాయి. స్త్రీ, పురుషులకు సమానవేతనం, పెత్తందార్లను ఎదుర్కొనే శక్తి వచ్చింది. చిన్న సన్నకారు రైతుల భూములు అభివృద్ధి జరిగాయి. వేలాధిమంది యువతీ యువకులకు ఉపాధి లభించింది. పేదల జీవనప్రమానాలు కొంత మెరుగయ్యాయి. మొత్తం మీద గ్రామీణపేదలకుఉపాధిహామీఒక హక్కు గా కల్పించబడింది. ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఈ చట్టాన్ని రద్దుచేస్తూ, రాష్ట్ర ప్రభుత్వాల మీద భారం మోపుతూ బిజెపి నాయకత్వంలో వున్న యన్డిఏ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి. పేదల హక్కును హరిస్తూ, రాష్ట్రాలపై భారం మోపుతున్న విబి జిరామ్ రద్దుకై ఫిబ్రవరి 12 న దేశవ్యాపిత సమ్మెలో పాల్గొన్నలని ఆయన పిలుపునిచ్చారు.
ఉపాధి హామీ చట్టం స్ఫూర్తికి సమాధి కడుతున్న మోడీ ప్రభుత్వం40% నిధుల భారం రాష్ట్రాల మీద వేసి తప్పుకుంటున్న కేంద్రం. నిధుల కేటాయింపు తగ్గించి, పని 125 రోజులకు పెంచినట్లు నాటకం.
చట్టానికి వున్న మహాత్మాగాంధీ పేరును కూడా సహించలేని మతోన్మాద పాలకులు. చట్టంగా వున్నదాన్ని సవరించి, స్కీమ్గా మార్చి, క్రమంగా కనుమరుగుచేసే కుట్ర
ఉపాధి హామీ చట్టాన్ని పీకనొక్కి, జాతిపిత మహాత్మాగాంధీ పేరు మార్చి, పేదల హక్కులను కాలరాస్తూ, రాష్ట్రాల మీద భారాలు మోపుతూ కేంద్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన విబిజిరామ్ జి చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. గ్రామీణ పేదలతో పాటు, దేశాభివృద్ధిని కోరుకునే వారంతా ఈ చట్టానికి వ్యతిరేకిస్తూ సదస్సులు, ధర్నాలు, ఫిబ్రవరి 12న దేశవ్యాపితంగా జరిగే సమ్మెలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు
స్వాతంత్ర్యానంతరం గ్రామీణ పేదల కోసం వచ్చిన చట్టాలలో మహాత్మాగాంధీ పేరుతో వున్న ఈ చట్టం అత్యంత ముఖ్యమైనది. ఈ చట్టం వల్ల కొంతమేరకు పేదరికం, వలసలు తగ్గాయి. స్త్రీ, పురుషులకు సమానవేతనం, పెత్తందార్లను ఎదుర్కొనే శక్తి వచ్చింది. చిన్న సన్నకారు రైతుల భూములు అభివృద్ధి జరిగాయి. వేలాధిమంది యువతీ యువకులకు ఉపాధి లభించింది. పేదల జీవనప్రమానాలు కొంత మెరుగయ్యాయి. మొత్తం మీద గ్రామీణ పేదలకు ఉపాధి హామీ ఒక హక్కు గా కల్పించబడింది. ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఈ చట్టాన్ని రద్దుచేస్తూ, రాష్ట్ర ప్రభుత్వాల మీద భారం మోపుతూ బిజెపి నాయకత్వంలో వున్న యన్డిఏ ప్రభుత్వం దుర్మార్గమైన కొత్త చట్టంమన రాష్ట్రంలో వున్న పార్లమెంటు సభ్యులందరూ



ఆమోదించటం అత్యంత విచారకరం. పేదలకు వ్యతిరేకమైన ఈ చట్టాన్ని రద్దుచేయాలని, రైతాంగానికి కనీసమద్దతు ధరల చట్టాన్ని చేయాలని, కార్మికవర్గం పోరాడి సాధించుకున్న చట్టాలన్నీ రద్దుచేసి మోడీ ప్రభుత్వం కోడ్లుగా మార్చడాన్ని నిరశిస్తూ ఫిబ్రవరి 12న దేశవ్యాపితంగా జరుగుతున్న సమ్మెను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.
పాత చట్టంలో ఏడాదికి ప్రతి కుటుంబం 100రోజులు మనం అడిగినప్పుడు పని ఇవ్వాలని, ఇవ్వకపోతే నిరుద్యోగ బృతి ఇవ్వాలని వుంది. మొత్తం డబ్బుల్లో 90% కేంద్రం, 10% మాత్రమే రాష్ట్రం భరించేది. కాబట్టి ఈ పని చేయించాలని రాష్ట్రాలు కూడా వెంటబడేవి.
కూలీల వేతనం సుమారు 10వేలకోట్లు వస్తే మెటీరియల్ కాంపోనెంట్ క్రింద 4వేల కోట్లు
రాష్ట్రానికి వచ్చేవి. వాటితో సిమెంట్ రోడ్లు, అనేక రకాల భవనాలు నిర్మించే అవకాశం వుండేది. ఆకూలి పనులు కూడా దొరికేవి. కొత్త చట్టం రాష్ట్రాల మీద భారం వేసినందున ఇవి ఆగిపోతాయి. 2025 కొత్త చట్టంలో...
ఏడాదికి 125 రోజులు పెంచారు. కానీ కేంద్రం ఇచ్చే నిధులు తగ్గించినందున పనిచేయడానికి గ్యారెంటీ లేదు. ఏడాదిలో 60 రోజులు పని వుండదు. అంతేకాకుండా ప్రభుత్వం ప్రకటించిన గ్రామాలలోనే పని వుంటుంది. మనం కోరిన ప్రతి గ్రామంలో పని ఇవ్వాలనే గ్యారెంటీ లేదు. కేంద్రం 60% నిధులు ఇస్తే రాష్ట్రాలు 40% భరించాలి. ఉదా: 10 వేల కోట్లు ఖర్చు అయితే రాష్ట్రం 4వేల కోట్లు భరించాలి. రాష్ట్రాలు ముందుగానే కేటాయించాలట. అంత నిధులు కేటాయించలేక పోతే కేంద్రం ఇవ్వదు. ఫలితంగా ఉపాధి గ్యారెంటీ అనేది వుండదు. రెండుసార్లు మస్టర్లు వేస్తారు. ఈ పని తర్వాత మన సొంతపని చేసుకునే అవకాశం వుండదు. రాష్ట్రాలకు, గ్రామాలకు హక్కులు వుండవు. అన్నీ కేంద్రమే చూస్తుంది. ఒక్కమాటలో చెప్పాలంటే గాంధీ పేరుతో వున్న పేదలకు అనుకూలమైన చట్టాన్ని ఒకేసారి తొలిగిస్తే ప్రజలు । తిరగబడతారని 125 రోజులకు పెంచాము, ఇది చాలా మంచిచట్టం అని కేంద్రం నమ్మింప చూస్తున్నది.. అంతే కాదు మహాత్మా గాంధీ పేరును తొలిగించి ఆయనను హత్యచేసిన గాడ్సే పేరు వచ్చేలా జిరామ్ పేరు పెట్టారు. గాంధీని నాడు ఆర్యస్యాస్ గాడ్సే హత్యచేస్తే అతని వారసులు నేడు గాంధీపేరుతో వున్న చట్టాన్ని సమాధి చేశారు. మోడీ ప్రభుత్వం తెచ్చిన ఈ చట్టాన్ని రద్దుచేయాలి, కూలీలకు ఉపయోగకరపమైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని । కొనసాగించాలి. ఏడాదికి 200 రోజులు పని, కనీస వేతనం 600లకు పెంచాలని
ఫిబ్రవరి 12న జరిగే సమ్మె, ప్రదర్శన, రాస్తారోకో లాంటి కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయనఅన్నారు. ఈకార్యక్రమంలో సిఐటియు వీరులపాడు మండల కార్యదర్శి షేక్ .లాల్ అహ్మద్, కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి చాట్ల రవి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మంగలపూడి సుందర్ రావు మోటార్ వర్కర్స్ యూనియన్ నాయకులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో ధైర్యం నింపిన “ప్రజాదర్బార్”

**..వేలాది సమస్యలకు వేదికగా మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయం**

**...అధైర్యపడొద్దంటూ ప్రజలకు భరోసా ఇచ్చిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి -- పూడా చైర్మన్ చిరుమామిళ్ల మధుబాబు**



ఐ ఎన్ బి టైమ్స్ పల్నాడు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 5: ప్రజల సమస్యలు నేరుగా ప్రభుత్వానికి చేరేలా,బాధితులకు వెంటనే న్యాయం జరిగేలా లక్ష్యంగా మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన “ప్రజాదర్బార్” కార్యక్రమం ప్రజాస్వరానికి ప్రతీకగా నిలిచింది. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన వేలాది మంది ప్రజలు తమ కుటుంబ,
భూసంబంధ, పెన్షన్,ఉపాధి,ఇళ్ల పట్టాలు, ప్రభుత్వ పథకాల అమలు వంటి అనేక సమస్యలను నేరుగా నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ఉదయం తెల్లవారుజామున నుంచే కేంద్ర కార్యాలయం వద్ద జనసంద్రం నెలకొంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి,పూడా చైర్మన్ చిరుమామిళ్ల మధుబాబు ప్రజలతో మమేకమై ఒక్కొక్కరి సమస్యను శ్రద్ధగా విన్నారు. బాధితుల కళ్లల్లో కనిపించిన ఆవేదనను గమనించి వారిని ధైర్యపరుస్తూ, “ప్రజలు మా కుటుంబ సభ్యులే. మీ సమస్యలను విస్మరించేది లేదు. ప్రతి బాధకు పరిష్కారం అందే వరకు మేము అండగా ఉంటాం”అంటూ భరోసా ఇచ్చారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిపత్రాన్ని నమోదు చేసి సంబంధిత శాఖలకు వెంటనే పంపించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అత్యవసర సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రజలకు దగ్గరగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పవ ని,ఆ దిశగా ప్రజాదర్బార్ కార్యక్రమాలు ప్రజలకు న్యాయం చేకూర్చే సాధనంగా మారుతు న్నాయని పేర్కొన్నారు. పూడా చైర్మన్ చిరుమామిళ్ల మధుబాబు మాట్లాడుతూ...ప్రజల కష్టాలు రాజకీయాల కతీతంగా పరిష్కరించాల్సిన బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధిపై ఉందని,టీడీపీ పాలనలో ప్రజల గోడు వినిపించని పరిస్థితి ఉండదని స్పష్టం చేశారు. ప్రజాదర్బార్ ద్వారా అనేక సమస్యలకు తక్షణ పరిష్కార మార్గం కనిపించిందని, ప్రజలకు నాయకత్వంపై మరింత విశ్వాసం పెరిగిందని పాల్గొన్న వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ప్రజల హక్కుల పరిరక్షణకు నిలువెత్తు ఉదాహరణగా నిలిచిందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# పార్టీ పెద్ద కొడుకులా అండగా ఉంటుంది

ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



ఐ ఎన్ బి టైమ్స్ పల్నాడు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 5:కార్యకర్తల కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ పెద్ద కొడుకులా అండగా ఉంటుందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి భరోసా ఇచ్చారు. గురువారం మండల పరిధిలోని మంచికల్లు గ్రామంలో ఆయన పర్యటించారు. టిడిపి నాయకులు రావేల చెంచయ్య చౌదరి విద్యుత్ ఘాతంతో మృతి చెందగా,ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి,పూలమాలలతో నివాళు లర్పించారు. కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఇటీవల గ్రామంలోని రాజ కాలనీ నందు టిడిపి కార్యకర్త బాసిపోగు మాణిక్యం పెద్ద కుమారుడు రాంబాబు అనారోగ్యంతో మృతి చెందగా,కుటుంబాన్ని పరామర్శించి,పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోగుల పుల్లారెడ్డి,టిడిపి సీనియర్ నాయకులు యరపతినేని మట్టయ్య,శీలంనేని శివ,గోగుల వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫతేనగర్ డివిజన్ ఎల్వీఎస్ నగర్ లో కమ్యూనిటీ హాల్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 5
ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ఎల్వీఎస్ నగర్ లో బస్తీ ప్రజల సౌకర్యార్థం గతంలో నిర్మించిన కమ్యూనిటీ హాల్ పై అంతస్తు లోని షెడ్డు కిందికి ఉండటంతో కార్యక్రమాలు చేసుకోవడానికి ఇబ్బందిగా ఉందని స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు 35 లక్షలు నిధులు మంజూరు చేయించి పనులు పూర్తి చేయడం జరిగింది. అనంతరం గత నెలలో కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ షెడ్యూల్ పరిశీలించినప్పుడు మరికొన్ని పనులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురావడం జరిగింది దాంతో ఎమ్మెల్యే తో ఈరోజు కమ్యూనిటీల పరిశీలించి మిగిలిన నిధులు మిగిలిన నిధులు కూడా మంజూరులో చూడాలని స్థానికులు కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కుతాటి రాములు వడ్డెర సంఘం నాయకులు సాగర్ కృష్ణ డివిజన్ అధ్యక్షులు బిక్షపతి శంకర్ గౌడ్ మొగిలి ముదిరాజ్ అఫ్జల్ శీను ఉదయం ముదిరాజ్ చిట్టిబాబు పాల్గొన్నారు

# జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం హైదరాబాద్

## పద్నాలుగవ స్నాతకోత్సవం సంస్థాగత నవీకరణలు

ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 5జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం హైదరాబాద్ (జెఎన్టీయూహెచ్) తన పద్నాలుగవ స్నాతకోత్సవం సందర్భంగా
పద్నాలుగవ స్నాతకోత్సవం తరువాత విశ్వవిద్యాలయం సాధించిన ముఖ్యమైన అకడమిక్, పరిపాలనా, పరిశోధనా అభివృద్ధి సంబంధిత మైలురాళ్లను ఈ సందర్భంగా పరిచయం చేయడం సంతోషంగా ఉంది. స్నాతకోత్సవంజెఎన్టీయూహెచ్ తన పద్నాలుగవ స్నాతకోత్సవాన్ని 07 ఫిబ్రవరి 2026న నిర్వహించనుంది. మొత్తం 82,547 మంది విద్యార్థులకు యూజీ, పీజీ మరియు పీహెచ్డీ పట్టాలు ప్రదానం చేయబడతాయి. వీటిలో 87 డాక్టరల్ డిగ్రీలు ఉన్నాయి. ఈ సంవత్సరానికి విశ్వవిద్యాలయం 71 గోల్డ్ మెడల్స్ను ప్రవేశపెట్టింది.ఎ
✓రిపాలనప రిపాలనను మరింత సమర్థవంతంగా, సుశ్రద్ధతో నడిపించేందుకు ముఖ్యమైన నిర్మాణాత్మక సంస్కరణలు చేపట్టబడ్డాయి:
లి అకడమిక్ అఫైర్స్ డైరెక్టరేట్ను అకడమిక్ అండ్ ప్లానింగ్ డైరెక్టరేట్గా




పునర్నామకరణ చేయడం జరిగింది.
ఇన్ఫ్రాస్ట్రక్చర్ సపోర్ట్ అండ్ డెవలప్మెంట్ డైరెక్టరేట్ , యూజీసీ అఫైర్స్ డైరెక్టరేట్లను అకడమిక్ అండ్ ప్లానింగ్ డ